

విమాన ప్రమాద మృతులకు కుటుంబాలకు

సంతాపంగా నేటి కార్యక్రమాలు వాయిదా

2లో

- టీడీపీ ఇన్చార్జి గూడూరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్: 14 శనివారం సంపుటి: 29 సంచిక: 135

# అక్రమ కేసులకు భయపడేది లేదు

- దర్శి సబ్ జైల్లో ఉన్న వైకాపా కార్యకర్తలకు పరామర్శ
- బూచేపల్లి, అన్నా,దద్దాల



అగ్ని న్యూస్, దర్శి (జూన్ 13):

పొదిలి లో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా జరిగిన రాళ్ల దాడి సంఘటనలో పోలీసులు 9 మంది వైకాపా కార్యకర్తలను అరెస్ట్ చేసి దర్శి సబ్ జైలుకు తరలించారు. జైల్లో ఉన్న వైకాపా కార్యకర్తలను శుక్రవారం దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్న రాంబాబు,కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా దర్శి సబ్ జైల్ బయట, అరెస్టు అయిన వారి బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అధికార తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికీ 22 మంది పై కేసులు నమోదు చేశారని, ఇంకా ఎంతమంది మీద చేస్తారో చూద్దాము అని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు.పొగాకు రైతుల సమస్యలు తెలుసుకొని వారికి అండగా ఉండటానికి పొదిలి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భముగా తెలుగుదేశం నాయకులు దురుద్దేశం తో నిరసన ప్రదర్శన చేసి మాపార్టీ ర్యాలీ పై చెప్పులు రాళ్ళు వేసి మా కార్యకర్తలను గాయపర్చారని తెలిపారు.ప్రభుత్వ పెద్దల వత్తిడి తో వారి మీద కేసు లు పెట్టకుండా వైసిపి కార్యకర్తల మీద కేసు లు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్ 2లో

## చంద్రబాబు ఇంకా జనాన్ని మోసం చేయొద్దు




- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పుడు ఎక్కడ?
- సీఎం చంద్రబాబుపై శివాలెత్తిన ఎమ్మెల్యే చంద్రశేఖర్

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ శివాలెత్తారు. ప్రజలను ఇంకా మోసం చేయొద్దు అంటూ హితవు పలికారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఇంకా తప్పుదారి పట్టించడం ఏమాత్రం భావ్యం కాదంటూ సూచించారు. ఆయన వైసీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే తాటిపర్తి మాట్లాడుతూ తల్లికి వందనం డబ్బు నుంచి రూ.2,000 చొప్పున లాగేసుకుంటున్న సైకో నారా లోకేష్ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. రూ.15,000 ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ.. ఇప్పుడు రూ.13,000 ఇస్తారట అని విమర్శించారు. మిగిలిన డబ్బు నారా లోకేష్ జేబుల్లోకి పోతుందా అని ప్రశ్నించారు.ఇసుక, మద్యంలో దోచుకున్న డబ్బు సరిపోలేదా నారా లోకేష్ అంటూ ప్రశ్నించారు.తల్లులకి ఇచ్చే డబ్బులో కూడా ఈ కక్కుర్తి ఎందుకు? అని నిలదీశారు.తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూనే ఉన్న ఘనత చంద్రబాబు నాయుడు కి మాత్రమే దక్కుతుంది అని ఆరోపించారు.

## పులి దాడిలో రెండు ఎద్దులు మృతి



- ఆదుకోవాలని బాధిత రైతు ఆవేదన

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జూన్ 13): మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో శుక్రవారం తెల్లవారుజామున పులి చేసిన దాడిలో రెండు ఎద్దులు మృతి చెందాయి. దాడి సమయంలో గూడెం లోని సచివాలయం పక్కనే ఉన్న దొడ్డిలో పశువులు సేద తీరుతున్న సమయంలో పులి హఠాత్తుగా దాడి చేయడంతో రెండు ఎద్దులు మృతి చెందాయి. గ్రామస్థులు కేకలు వేయడంతో పులి అక్కడి నుంచి పరుగెత్తడంతో మిగతా పశువులు పులి దాడి ముప్పు నుండి బయటపడ్డాయి. ఈ పులి దాడిలో మృతి 2లో

## విమాన ప్రమాద మృతులకు కుటుంబాలకు సంతాపంగా నేటి కార్యక్రమాలు వాయిదా

మొదటి పేజి తరువాయి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్13): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం జరిగిన విమాన ప్రమాదం దృష్ట్యా దురదృష్టవశాత్తు మరణించిన కుటుంబాలకు సంతాపంగా రేపు రాష్ట్రంలో జరగబోయే పార్టీ కార్యక్రమాలతో పాటు మన యర్రగొండపాలెంలో రేపు నిర్వహించబోయే కూటమి పార్టీ విజయోత్సవ ర్యాలీ కూడా వాయిదా వేయడం జరిగిందనీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ విమాన ప్రమాదంలో బీజేపీ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మిగతా ప్రయాణికులు మృతి చెందారనీ వారికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుపుతూ శనివారం జరగబోయే అన్ని కార్యక్రమాలు రద్దు చేయడమైనదని, కూటమి నాయకులు, కార్యకర్తలు గమనించాలని ఆయన కోరారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

మొదటి పేజి తరువాయి

ప్రభంజనం చూసి కూటమి ప్రభుత్వం ఏమి చెయ్యాలో అర్థం కాక ఇలా కేసులు పెట్టీ వేధించడం సమంజసం కాదన్నారు.మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ పార్టీ నాయకులు అంతా మీకు అండగా ఉంటారని ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడాల్సిన పని లేదంటూ ధైర్యం చెప్పారు. పొదిలి సంఘటనలో చేసిన తప్పంతా టిడిపి వాళ్ళదేనని అయితే అక్రమంగా కేసులు బనాయించి వైసిపి నాయకులను అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందంటూ కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆరోపించారు. వీరి వెంట పలువురు జిల్లా వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పులి దాడిలో రెండు ఎద్దులు మృతి

మొదటి పేజి తరువాయి

చెందిన ఎద్దుల విలువ సుమారుగా రూ.70,000 ఉంటుందని రైతు సేవ్యా నాయక్ వాపోయారు. ఈ వృషభరాజాలే తమ జీవనాధారం అని ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం చేయాలని ఆయన వాపోయాడు. రాత్రిళ్లయితే పులి మరిన్ని దాడులు చేస్తుందేమోనని భయంగా ఉంటున్నామని, పిల్లలతో పాటు బయటకు రావాలన్నా ధైర్యం చాలడం లేదని మహిళలు వాపోతున్నారు. పాలుట్ల గిరిజన గూడెం సరిహద్దుల్లో పెద్ద పులులు రాకుండా ఆటవీశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలనీ గిరిజనులు వాపోతున్నారు.

## నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పి జ్యోష్న దేవిక



అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్13): మండల నూతన వ్యవసాయ అధికారిగా శుక్రవారం పి జ్యోష్న దేవిక బాధ్యతలు చేపట్టారు. కనిగిరి వ్యవసాయ అధికారిగా పనిచేస్తు బదిలీ పై తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:



## గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి అహ్మద్ బాషా మృతి

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (జూన్ 13): మండలంలోని గరిమినపెంట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ్మద్ బాష (46) గురువారం గుండెపోటుతో తన స్వగృహంలో మృతి చెందారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అహ్మద్ బాషా ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పంచాయతీరాజ్ అసోసియేషన్ అండగా ఉంటుందని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి,మార్కాపురం ఎండిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్13): 2024-2025 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు అన్ని రంగాలలో ప్రతిభను చాటారు. గిద్దలూరు మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 593 మార్కులు సాధించిన మొరసా ఖుషి నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షైనింగ్ స్టార్ గా ప్రకటించి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయలు నగదు పారితోషికం అందజేశారు. ఇప్పటివరకు ప్రకటించిన ట్రిపుల్ ఐటి సీట్ల ఫలితాల్లో ముగ్గురు విద్యార్థినులు షేక్ శబ్నం కౌసర్, షేక్ మిస్బా కౌసర్, షేక్ నీరకట్టు రియా వివిధ కాలేజీలలో స్థానం పొందారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ ఫలితాల్లో 6గురు విద్యార్థినిలు నక్కా రమ్యశ్రీ , ఎర్రమూరి షణ్ముఖి,వేశపోగు జాయిసి, ముసల అనూష,కుమ్మరి ధరణి,ఎంగనాంపల్లి ఉషశ్రీ సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున,నాలుగు సంవత్సరాలకు స్కాలర్షిప్ సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థినులను అభినందించి వారికి మొమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి పోలా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ... క్రమశిక్షణ పట్టుదల ఉంటే జీవితం లో ఏదైనా సాధించవచ్చని,భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మోడీ బాలునాయక్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సచివాలయంలో తల్లికి వందనం జాబితా ప్రదర్శన



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్13):తల్లికి వందనం జాబితా అంతా గ్రామ సచివాలయంలో లబ్ధిదారులకు అందుబాటులో ఉన్నాయని,అక్కడ అర్హులు,అనర్హుల వివరాలు పూర్తి స్థాయిలో ఉంచడం జరిగిందని తల్లితండ్రులు వాటిని పరిశీలించి వివరాలు తెలుసుకోవచ్చునీ ఒకవేళ ఆనర్హుల లిస్టులో ఉన్నట్లు అయితే సంబంధిత పత్రాలు, అప్లోడ్ చేయించాలని ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సచివాలయాలలో తల్లికి వందనం వివరాల జాబితాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది బ్యాంకు ఖాతాలు ఇనాక్టివ్ లో ఉన్నాయనీ, బ్యాంకును సంప్రదించి ఖాతా యాక్టివ్ చేయించుకోవాలన్నారు. ఎలిజిబుల్,ఇన్ ఎలిజిబుల్ లిస్టులో లేకుంటే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయించుకుంటే తల్లికి వందనం సొమ్ము జమ కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బద్దు నాయక్, పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తిరునాళ్ల నెపంతో పక్కదారి పట్టిన మేజర్ పంచాయతీ నిధులు



**చెల్లింపు వోచర్ వివరాలు**

ఆర్థిక సంవత్సరం: 2025-2026
నెల: ఏప్రిల్
రాష్ట్రం: ఆంధ్ర ప్రదేశ్
జిల్లా పంచాయతీ మరియు సమానమైనవి: ప్రకాశం
బ్లాక్ పంచాయతీ మరియు సమానమైన: త్రిపురాంతకం


| | | | |
|---|---|---|---|
| లావాదేవీ రకం | ఖర్చులు | కార్యాచరణ కోడ్ | 101512266 పారుదల నిర్మాణం (2024-2025) |
| పథకం పేరు | XV ఫైనాన్స్ కమిషన్-టైడ్ గ్రాంట్ | | |
| వోచర్ డేట్ | 03/04/2025 | వోచర్ నెం. | XVFC/2025-26 P/1 |
| ఖాతా అధిపతి | **వ్యయ శీర్షికలు** 4215-నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యంపై మూలధన వ్యయం 102-గొట్టపు బావి డ్రిల్లింగ్ 63-బోర్ వెల్స్ నిర్మాణం (జెజెఎం) | మొత్తం (రూ. లో) | 199, 437 |
| ప్రత్యేకతలు. | ఆలయానికి నీటి ట్యాంకులను అందించడం మరియు మోటర్ కొనుగోలు చేయడం | జతచేయబడిన ఫైలు | |
| చెల్లింపు విధానం | వివరాలు | ఎవరికి చెల్లించారు | మొత్తం (రూ. లో) |
| పీఎఫ్ఎంఎస్ | ఖాతా రకం: బ్యాంకు ఖాతా నెం.: **************0425 | త్రిపురాంతకం డీడీఓ ఖాతా | 16, 907 |
| పీఎఫ్ఎంఎస్ | ఖాతా రకం: బ్యాంకు ఖాతా నెం.: *************0425 | యెరువా వెంకటేశ్వర్లు | 182, 530 |

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్13): గత మార్చి నెలలో శివరాత్రి సందర్భంగా త్రిపురాంతకం దేవాలయాల్లో నిర్వహించిన తిరునాళ్లకు భక్తులు విరివిగా విరాళాలు అందించారు. ఆలయానికి సమీప గ్రామాల్లో ఉన్న వ్యాపారస్తులు మొక్కుబడిదారులు రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా టాంకర్లతో త్రాగు నీటిని సరఫరా చేశారు. ఇదే అదునుగా భావించిన సదరు త్రిపురాంతకం పంచాయతీ సిబ్బంది తాము తిరునాళ్లకు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా భక్తులకు మంచినీటిని సప్లై చేశామని. రెండు లక్షల రూపాయలు పంచాయతీ నిధులను స్వహాచేసి వారి జేబులో వేసుకున్నారు. విషయం తెలుసుకున్న ట్యాంకర్ యజమానులు మేము నీటిని సప్లై చేస్తే మా పేరు చెప్పి పంచాయతీ నిధులు దోచుకోవడం ఏమిటి అని త్రిపురాంతకం అమ్మవారి భక్తులు మండిపడుతున్నారు.పంచాయతీ సిబ్బంది ఘనకార్యం పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామంటున్నారు కొందరు పెద్దమనుషులు.

## చెంచు గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్13): చెంచు గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ డి మంజునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటాద్రిపాలెం చెంచు కమ్యూనిటీ భవనంలో అసిస్ట్ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని వారికి డొమిసిల్ సర్టిఫికెట్ మంజూరు చేసి తద్వారా ఆధార్ కార్డు ఇప్పించాలన్నారు. ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది రకాల కార్డులలో ఉపాధి హామీ కార్డు ఒకటని చెప్పారు. పండ్ల తోటల పెంపకానికి చెంచులు ముందుకు రావాలన్నారు. అనంతరం 55 మంది. చెంచులకు ఉపాధి హామీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిస్ట్ ఏరియా కో ఆర్డినేటర్ ఏ శ్రీనివాసరావు,టి మధు సుదన్ రావు,షేక్ కమృద్దీన్,ఆర్ లక్ష్మా నాయక్,ఫీల్డ్ కో ఆర్డినేటర్ డి వెంకట్రావు,కామ్లా నాయక్,ఆసిస్ట్ కార్యకర్తలు, వెంకటాద్రిపాలెం, గంజివారిపల్లి, పాలుట్ల సచివాలయల సిబ్బంది, చెంచు గ్రామాల విటిడిఏ సభ్యులు,ఎస్ హెచ్ జి లీడర్లు పాల్గొన్నారు.



## మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వం కలిసిన అశోక్ మాదిగ

అగ్నిన్యూస్,యర్రగొండపాలెంజూన్13):దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డు పొందిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శుక్రవారం ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చేదురి ఆశోక్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆశయాలను నూతన తరానికి తీసుకెళ్లే బాధ్యత మా వంటి యువత మీద ఉంది. మేము ఆయన మార్గదర్శకత్వంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సమానత్వం, న్యాయం, గుర్తింపు కోసం సాగుతున్న ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేయాలన్నది తన ఆకాంక్ష అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బదిలీపై వెళ్తున్న కమీషనర్ కు వీడ్కోలు సత్కారం




అగ్ని న్యూస్,గిద్దలూరు(జూన్13): గిద్దలూరు పురపాలక సంఘం నుండి పిడుగురాళ్ల పురపాలక సంఘం నకు బదిలీపై వెళ్తున్న కమీషనర్ ఐ శ్రీనివాసులుకు గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ ,కౌన్సిలర్లు నగర పంచాయతీ సిబ్బంది ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ మండల యూత్ విభాగం అధ్యక్షుడిగా ఆర్.పవన్ కళ్యాణ్ నియామకం



అగ్నిన్యూస్,కొమరోలు(జూన్13): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొమరోలు మండల యూత్ విభాగం అధ్యక్షుడిగా రామాయణపు పవన్ కళ్యాణ్ నియమితులయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమండల అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు .రామాయణపు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొమరోలు మండలం అనుబంధ విభాగం నుండి వైసీపీ మండల యువజన అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కొమరోలు జడ్పిటిసి సారే వెంకట నాయుడు, మండల వైకాపా సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు రుణపడి ఉంటానని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్యక్రమంలో కొమరోలు వన్ ఎంపీటీసీ షేక్ సుభాని, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## త్రిపురాంతకం దేవస్థానం నూతన ఈవోగా అనిల్ కుమార్

అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జూన్13):మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీత్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవాలయానికి నూతన ఈవోగా అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వారు మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చే భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా దర్శన భాగ్యాన్ని కలిగిస్తామని వారు తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్



అగ్ని న్యూస్,పొదిలి (జూన్ 13): పొదిలి పట్టణం లోని కొత్త బస్టాండ్ ఏరియాలో పారిశుధ్య కార్యక్రమాలని కమీషనర్ నారాయణ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.చిన్న బస్ స్టాండ్ ప్రధాన రోడ్డు ఇరుప్రక్కల, మసీదు ఎదురుగా మట్టి దిబ్బలు ఉండటం వలన వర్షపు నీరు వెళ్ళుటకు దారిలేక రోడ్డుపై నిలువ ఉండటం వలన పాద చారులకు, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా వున్నది. ఇది గమనించిన కమీషనర్ నారాయణ రెడ్డి, మట్టి దిబ్బలను జెసిబి సహాయంతో తొలగించి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. నేతపాలెం వాసులకు మురికి కాలువ సౌకర్యం లేకపోవడం వలన కాలనీ వాసులు తీవ్ర అసౌకర్యంగా వున్నది అని అనేక పర్యాయములు పొదిలి పురపాలక సంఘం వారి దృష్టికి తీసుకు రావడం జరిగినది.నేత పాలెం కాలనీ వాసుల సమస్యను గునుపూడి మధుతో చర్చించి నేత పాలెం వాసుల సౌకర్యార్థం మురికి కాలువను నిర్మించాలని కోరడమైనది.మధు స్పందించి మురికి కాలువ పనులను వెంటనే ప్రారంభించడం జరిగినది.మురికి కాలువలను ట్యూబ్ లెవల్ తో నిర్మిస్తున్నారా లేదా అని కమిషనర్ పరిశీలించారు. నేత పాలెం సప్లై చేసేసాగర్ వాటర్ పైప్ లైన్ లీకేజ్ లను పరిశీలించడమైనది.సదరు వాటర్ మెన్ ని పిలిపించి లీకేజీ సంబంధించి వాల్ పిట్ ని క్లీన్ చేయించి లీకేజ్ ను అరెస్ట్ చేయడం జరిగినది. పొదిలి ప్రధాన కూడలి అయిన పెద్ద బస్టాండ్ ప్రాంతంలో వున్న మురికి కాలువలు పూడికతో నిండినందున పూడికను తొలగించడమైనది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు పాల్గొనడం జరిగినది.రామాయణ కండ్రిక ప్రధాన రోడ్డు ప్రక్కన మురికి కాలవ లేనందున వాటర్ రోడ్డు ప్రక్కన నిలువ వున్నదని కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నామని తెలియజేయడం జరిగింది. రామాయణ కండ్రిక ప్రధాన రహదారిని జెసిబి సాయంతో కట్ చేసి రోడ్డుకి క్రాస్ చేస్తూ సిమెంట్ పైపుల ద్వారా నిలువ ఉన్నటువంటి మురికి నీటిని పక్కన ఉన్నటువంటి మురికి కాలువకు అనుసంధానం చేయడం జరిగినది.అలాగే మాదిరెడ్డిపాలెం దళిత వాడ కాలనీవాసులు వాళ్ల కాలనీలో కంప చెట్లు ఇతర పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి రోడ్డుకి అడ్డుగా ఉండడం తోటి ప్రజలు, పాదచారులు మరియు వాహనదారులు ప్రమాదానికి గురి అవుతున్నారని గౌరవ మార్కాపురం ఎమ్మెల్యే కి కాలనీవాసులు ఫిర్యాదు చేయడం జరిగినది.ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కమిషనర్, తన సిబ్బందితో వెళ్లి కాలనీలో పెరిగినటువంటి ముళ్ళ పొదలను ఇతర పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించడం అయినది.కంబాల పాడు పాత గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర(వార్డు సెక్రటేరియట్) మురికి నీరు వెళ్ళుటకు అవకాశం లేక రోడ్డుపై నిలువ ఉన్నందున దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొను చున్నారని కాలనీ వాసులు ఎప్పటినుంచో పిర్యాదు చేయడం జరుగుచున్నది. సదరు సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు కమిషనర్, కాలనీని సందర్శించి మురుగు నీరు నిలువ ఉండుటకు ప్రధాన కారణం ఎలక్ట్రికల్ పోల్ అని గ్రహించి ఎలక్ట్రికల్ ఎఈ ని సంప్రదించి పోల్ షిఫ్ట్ చేయమని తెలియ చేయడం జరిగినది.సదరు ఎలక్ట్రికల్ పోల్ ను వెంటనే షిఫ్ట్ చేయుటకు ఎఈ సుముఖత వ్యక్త పరచడమైనది.ఈ వారం లో పోల్ షిఫ్ట్ చేసి మురికి నీరు పూర్తిగా తొలగించి కొత్త డ్రైన్ నిర్మించి శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుందని కమీషనర్ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt)
A.P - 523316)
www.kamalaeducation.org

RK అగ్నిన్యూస్ The Power Of Truth

14 శనివారం, జూన్ 2025







... Enter to Learn - Leave to Serve ...

# ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

## జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




## PRIVATE COLLEGE

| ఇంటర్మీడియట్ కోర్సులు | | డిగ్రీ కోర్సులు | | పి.జి. కోర్సులు |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |

ANU Distance Education

HOSTEL Facility Available

BUS Facility Available

### ఎగ్జిక్యూటివ్ కమిటి

అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొందూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

### జనరల్ బాడీ మెంబర్లు

శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయు కుమార్
శ్రీ పాబోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్
(కళాశాల ఆడిటర్)

President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)